మైసమ్మ తల్లికి ఎమ్మెల్యే పల్లా పూజలు

జనగామ, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ) : జనగామ మండలం పొట్టిగుట్ట మైసమ్మ తల్లిని మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. క్యాంపు కార్యాలయంలో దూల్మిట్ట మండలం జాలపల్లి సోషల్ మీడియా ఇన్‌చార్జి ముస్తఫా పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధి లింగం, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, నాయకులు యాకూబ్, చేర్యాల యూత్ నేత జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జనగామ పట్టణం, పలు గ్రామాలకు చెందిన 105 మందికి రూ.33లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. సంతోషిమాత ఆలయ భూమి పూజలో పాల్గొనాలని కోరుతూ ఎమ్మె ల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మంగళవారం ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అమెరికాలో మృతిచెందిన సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలం కూటిగల్‌కు చెందిన సాయిరోహిత్ పార్థివదేహం గ్రామానికి చేరుకుంది. ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

పొట్టిగుట్ట మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

ఔషధ నియంత్రణ శాఖ సూచనలు పాటించాలి

దేవరుప్పుల, ఆగస్టు 6: ఔషధ నియంత్రణ శాఖ సూచనల మేరకు ఫార్మాసిస్టుల నేతృత్వంలో మందులు విక్రయించేలా మెడికల్ షాపుల్లో ఏర్పాట్లు చేయాలని ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెజగం అశోక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటిస్తే ప్రజలకు నాణ్యమైన మందులు అందుతాయన్నారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ 1940 నిబంధనల ప్రకారం ఫార్మాసిస్టులు మందులు అమ్మాలన్నారు. గడువు మీరిన మందులను మెడికల్ షాపుల్లో విక్రయించొద్దన్నారు.

ఈవీఎంలపై ఎలాంటి కేసులు లేవు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఆగస్టు 6 : ఇటీవల జరిగిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉపయోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎం)పై ఎలాంటి కోర్టు కేసులు నమోదు కాలేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మా ట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వచ్చే ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగించడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్ణయిస్తామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని తెలిపారు. అక్కడి ఈవీఎంలపై కోర్టులో కేసు నమోదైందన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ ప్రతినిధులు రవి, భాస్కర్, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

బంగారు పద్మాలతో వేంకటేశ్వరుడికి పూజలు

అలంకరణలో స్వామివారు

చిల్పూరు, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతిలో జరిగినట్లుగా 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పాద పద్మారాధన పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ప్రతి మంగళవారం బంగారు పద్మాలతో పూజలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి–శంకరలక్ష్మి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, YELA SATYA RANI (Before marriage), shall hence forth be changed as BATTULA PADMA SREE W/o BATTULA BHASKAR (After marriage) H.No.10-12-12, Girmajipet, Warangal (Mdl) & Dist.T.S 506002. for all future purpose.
NTW-000

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

CHANGE OF NAME
★I, SARALA CHOUDAVARAPU (Old Name), R/o H.No. 1-7-1545, Flat No. 305, Road No.7, Advocates Colony, Hanamkonda - 506001. Have changed my Name as MUNUKUNTLA SARALA W/o CHOUDAVARAPU LINGA MURTHY.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బచ్చన్నపేటలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పులలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఉద్యమ గురువుకు వందనం

- ఘనంగా జయశంకర్ సార్ జయంతి
- జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో నివాళులు

జనగామ చౌరస్తా/ నర్మెట/ బచ్చన్నపేట/ లింగాలఘనపురం/ రఘునాథపల్లి/ దేవరుప్పుల/ స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి రూరల్/ జఫర్‌గఢ్, ఆగస్టు 6 : తెలంగాణ రాష్ట్ర సాధనకు తుదివరకూ పోరాడిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిదశ నుంచి మలిదశ ఉద్యమం వరకు ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా జయశంకర్ సార్ నిర్వహించిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, తాళ్ల సురేశ్‌రెడ్డి, ముస్త్యాల దయాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, ఆర్డీవో కొమురయ్య పాల్గొన్నారు. జయశంకర్ సార్ జయంతి వేడుకలను నర్మెటలోని తహసీల్దార్ ఆఫీసర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ఐ సాయి బాబా, సీనియర్ అసిస్టెంట్ యాదయ్య పాల్గొన్నారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బచ్చన్నపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ పార్టీల ఆఫీసుల్లో సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, యూత్ మండల అధ్యక్షుడు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్, నాయకులు సిద్దిరాంరెడ్డి, విద్యాసాగర్ గౌడ్, షబ్బీర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. లింగాలఘనపురంలో జరిగిన కార్యక్రమంలో స్పెషలాఫీసర్ శ్రీధర్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న ఆర్డీవో డీఎస్ వెంకన్న

పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పాల్గొన్నారు. నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నెల్లుట్ల రవీందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ పోరాటాన్ని గుర్తుచేశారు. రఘునాథపల్లిలో తహసీల్దార్ యుగేందర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. విమల, ఆర్ఐలు శ్రీనివాస్, శరత్ చంద్ర, శ్రీకాంత్ పాల్గొన్నారు. దేవరుప్పులలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు జేరిపోతుల సాయిలు, లాలూనాయక్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ గుండె రమేశ్, గుగులోత్ వీరన్న, రాంచందర్, లక్‌పతి, సురేశ్, కొమురయ్య, రమేశ్, బిచ్చు, మంగ్యా, యూత్ నాయ

నెల్లుట్లలో నివాళులర్పిస్తున్న రవీందర్‌రావు

జనగామలో నివాళులర్పిస్తున్న కలెక్టర్

కులు గాదరి శ్రీకాంత్, చింత యాకన్న, చింత ఉపేందర్, శేఖర్, ప్రదీప్, నరేశ్ పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆర్డీవో డీఎస్ వెంకన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కమలాకర్, హాస్టల్‌లో బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఏవో ప్రకాశ్‌రావు, వెంకటేశ్, మహేందర్, నవీన్ , అశోక్, సురేశ్, ప్రణయ్, వేణు, హరికృష్ణ, గోపి, కుమార్, దినేశ్, ఎన్‌ఎస్‌ఎస్ పీవో లావణ్య, నరేందర్‌రావు, సౌభాగ్యలక్ష్మి పాల్గొన్నారు. పాలకుర్తిలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అవుల రాములు, ప్రభుత్వ దవాఖానలో వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి, మిషన్ భగీరథ ఆఫీస్‌లో డీఈఈ కూనమల్ల సంధ్య, బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ ప్రశాంతి, ఏడీఏ పరశురామ్ నాయక్ పాల్గొన్నారు. చిల్పూరు మండలం పల్లగుంట ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి డీఆర్డీవో చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసిల్ ఆఫీస్‌లో డీటీ రామారావు, ఎంఆర్ఐ కల్వల శ్రీనివాస్, ఏపీవో మోహన్ రావు, ఈసీ కిరణ్‌కుమార్, టీఏ చేరాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేతిడి నరసిహారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కోమలి, శ్యాంసుందరావు, సౌభాగ్య లక్ష్మి, నరసింహారావు పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాళ్లు ప్రమోద్‌కుమార్, శ్రీకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిపాల పాలతోనే బిడ్డకు ఆరోగ్యం

దేవరుప్పుల/లింగాలఘనపురం, ఆగస్టు 6: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డిరెడ్డిగూడెంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు బాలింతల ఇళ్లకు వెళ్లారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వడ్లకొండ సావిత్రి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. ఆరు నెలల వరకూ తల్లి పాలు ఇస్తే పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజలి, అంగన్‌వాడీ టీచర్లు దేవేంద్ర, నిర్మల, రాములమ్మ పాల్గొన్నారు. లింగాలఘనపురం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హౌసమ్మ, పుష్ప మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లి పాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కరుణ, శ్రీలత, మారుతి, పరిశుద్ధ, సుల్తానా, వరలక్ష్మి, సురేఖ, ప్రభావతి, రమాదేవి, సావిత్రి, రాణి, విజయలక్ష్మి, ఇందిర పాల్గొన్నారు.

కృష్ణాజిగూడెంలో మొక్కలు నాటుతున్న స్పెషల్ ఆఫీసర్ రామారావు

ఇప్పగూడెంలో వాటర్ ట్యాంక్ వద్ద శుభ్రం చేయిస్తున్న అధికారులు

గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలి

- డీఆర్‌డీవో మొగులప్ప
- ఊరూరా 'స్వచ్ఛదనం-పచ్చదనం'

పాలకుర్తి రూరల్/లింగాలఘనపురం/చిల్పూరు/స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 6: గ్రామాల్లో పరిశుభ్రతను పాటించి పచ్చదనం పెంపొందించేలా చూడాలని డీఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి మొగులప్ప అన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాలకుర్తి మండలం బమ్మెరలోని వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయించారు. మొగులప్ప మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అవుల రాములు, పంచాయతీ కార్యదర్శి ఎం యుగేందర్, ఈజీఎస్ సిబ్బంది పాషా పాల్గొన్నారు. లింగాలఘనపురం మండలంలోని వాటర్ ట్యాంకులను అధికారులు శుభ్రం చేయించారు. ఆశ కార్యకర్తలతో జ్వర పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ సీతారాంనాయుడు, కార్యదర్శి ప్రవీణ్‌కు

లింగాలఘనపురం : నీటిని పరిశీలిస్తున్న అధికారులు

మార్, అంగన్‌వాడీ టీచర్లు సావిత్రి, రాణి, ఇందిర, విజయలక్ష్మి పాల్గొన్నారు. చిల్పూరు మండలం క్రిష్ణాజిగూడెం, పల్లగుట్ట, చిల్పూరు, చిన్నపెండ్యాల, నష్కల్, మల్కాపూర్‌లో స్వచ్ఛదనం–పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. తాగునీటి బావుల చుట్టూ పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మధుసూదనాచారి, ఏపీవో మోహన్‌రావు, ఈసీ కిరణ్‌కుమార్, టీఏ చేరాలు, పంచాయతీ కార్యదర్శులు అజీజ్‌పాషా, శేషుకుమార్, శ్రీరంగారెడ్డి, తండ్రా రాంబాబు, మధుసూదన్, హరిప్రసాద్, బాపూనాయక్, కారోబార్ ఆనందం పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో డీఎల్‌పీవో వెంకట్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఇప్పగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం, అక్కపల్లిగూడెం, సముద్రాల గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులను శుభ్రపరిచి బ్లీచింగ్ వేయించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఇప్పగూడెంలోని ప్రభుత్వాసుపత్రిని సందర్శించి డెంగ్యూ, ఇతర వ్యాధులపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఏపీవో ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, ఇర్ఫాన్, సంతోష్, అవినాష్, నరేశ్ పాల్గొన్నారు.

పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన

జనగామ రూరల్ : పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన కలిగి ఉండాలని జడ్పీ సీఈవో సరిత అన్నారు. మంగళవారం మండలంలోని పెంబర్తి, ఎల్లంల, శామీర్‌పేటలో ఆమె పర్యటించారు. పరిశుభ్రత, పచ్చదనంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంపత్ కుమార్, ఎపీవో భిక్షపతి, ఈసీ మాధవరెడ్డి, టీఏ అనిల్, కార్యదర్శులు ఇఫ్తీకారుద్దీన్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమకాలీన జీవితాలకు దర్పణం కవిత్వం

పుస్తకావిష్కరణలో వరంగల్ మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు

నర్మెట, ఆగస్టు 6 : సమకాలీన జీవితాలకు కవిత్వం దర్పణం పడుతుందని వరంగల్ నగర మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని మచ్చుపహాడ్‌లో మంగళవారం శ్రీకరాదుల వెంకటరెడ్డి ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండకు చెందిన ప్రముఖ రచయిత్రి, గాయని అరుణ కీర్తి పతాక రచించిన బతుకు సంతకం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై కవులు, రచయితలు సమాజాన్ని చైతన్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మహ్మద్ సిరాజుద్దీన్, ఆయుర్వేద వైద్య నిపుణులు సమ్మిరెడ్డి, రాంపల్లి మల్లికార్జునరావు, అడ్వకేట్ సౌమిత్రి లక్ష్మీనాచార్యులు, సంస్థ ప్రధాన కార్యదర్శి గంకిడి మల్లారెడ్డి, గాయకులు కరాదుల జనతా ప్రభంజన్‌రెడ్డి, భార్గవ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి : సీపీఎం

రఘునాథపల్లి, ఆగస్టు 6: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి ఎల్లయ్య, ఉడుగుల జయమ్మ, చిట్యాల ఉప్పలయ్య, బాల్నె ఉదయ్, చాట్ల లక్ష్మినర్సు, శాగ ఐలయ్య, పండుగ మల్లేశ్, బిర్రు నగేశ్, కోమటిరెడ్డి నర్సిరెడ్డి, గొరిగ సోమయ్య పాల్గొన్నారు.

సీఐ వేణుకు బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల శుభాకాంక్షలు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 6 : స్టేషన్ ఘనపూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన వేణును బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు కొలనుపాక శరత్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ తౌటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రాజేశ్‌రెడ్డి, ముద్రబోయిన రజిత, కేతు సూర్యతో పాటు కాంగ్రెస్‌కు చెందిన పట్టణ అధ్యక్షుడు నీల శ్రీదర్, తిరుమలనాథస్వామి ఆలయ కమిటీ చైర్మన్ నీల నర్సింహులు, వైస్ చైర్మన్ సమ్మ య్య, నాయకులు రాజశేఖర్, ఎండీ గౌస్ సీఐని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వేణుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రోడ్డు మరమ్మతు పనులు షురూ

జఫర్‌గఢ్, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి మరమ్మతు పనులకు ఆర్డీవో డీఎస్ వెంకన్న మంగళవారం హద్దులు నిర్ణయించారు. గతంలో హద్దులు లేకపోవడంతో పనులకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 5న ఎమ్మెల్యే కడియం శ్రీహరి బరదమయంగా ఉన్న రోడ్డు దుస్థితిని గమనించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్డీవో వెంకన్న, పోలీసుల ఆధ్వర్యంలో హద్దుల నిర్ణయించి మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో డీటీ హరిప్రసాద్, ఆర్ఐ విష్ణు, ఎస్సై రామ్ చరణ్ పాల్గొన్నారు.


రోడ్డుకు హద్దులు నిర్ణయిస్తున్న ఆర్డీవో వెంకన్న

మత్స్యశాఖ చైర్మన్‌ను కలిసిన నాయకులు

నర్మెట, ఆగస్టు 6 : మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను మండలంలోని సొసైటీ ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మికుల మండల అధ్యక్షుడు వంగాల గోవర్ధన్, గండిరామవరం సొసైటీ అధ్యక్షుడు వడపల్లి రాజు, నర్మెట ఉపాధ్యక్షుడు గౌరబోయిన సమ్మయ్య, కార్యదర్శి ఇట్టబోయిన జోగయ్య, కాంగ్రెస్ ఇప్పలగడ్డ గ్రామ అధ్యక్షుడు ఇట్టబోయిన ప్రతాప్, జెర్ర కుమారస్వామి, బండి ఉప్పలయ్య, బండి రాజు పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

బచ్చన్నపేట, ఆగస్టు 6 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ తండ్రి రామస్వామి జనగామలోని ఓ ఆసుపత్రిలో బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఇర్రి రమణారెడ్డి, ముసిని రాజు, జూకంటి శ్రీశైలం ఉన్నారు.

రాక్‌స్టార్ యూత్ కార్యవర్గం ఎన్నిక

నర్మెట, ఆగస్టు 6 : మండలంలోని వెల్దండలో రాక్‌స్టార్ యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బొల్లం అవినాశ్‌ను మంగళవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కాసర్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా దామెర నవీన్, కార్యదర్శిగా కల్యాణం రాజు, కోశాధికారిగా కల్యాణం మోహన్‌భాష, ముఖ్య సలహాదారుగా బూర్గు చిరంజీవి, సలహాదారుగా బైరగోని పవన్, కమిటీ సభ్యులుగా వడ్డెపల్లి కిరణ్, కల్యాణం రాజు, కుంచం బలవద్దిరజు, నీల రాజు, శ్రీవచ్ఛల్‌రెడ్డిని నియమించారు.


ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి శుభాకాంక్షలు

దేవరుప్పుల, ఆగస్టు 6: పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి మంగళవారం ఆమెరికా పర్యటనకు వెళ్లిన సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో అమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం నేతృత్వంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి పర్యటన దిగ్విజం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోటకూరి పాండుకృష్ణ, రెడ్డిరాజుల యాకస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, రెడ్డిరాజుల రమేశ్, దావెర అనిల్ కుమార్, పులిగిల్ల వెంకన్న, కొండ మల్లారెడ్డి పెద్దులు, నాయిని యాదగిరి, పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 6 : డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జయశ్రీ వందనం, ఉపాధ్యక్షులు రొడ్డ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ధ్యానం శ్రీనివాస్, సలహాదారు జానకి మెట్టు, మండల నోడల్ అధికారి కొమురయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదా మోహన్ పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

దేవరుప్పుల, ఆగస్టు 6: జిల్లా కేంద్రంలోని భవిత సెంటర్(ఎమ్మార్సీ)లో బుధవారం దివ్యాంగుల కోసం శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివరాలు వెల్లడించారు. 18 ఏళ్ల లోపు దివ్యాంగులకు నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఉపకరణాలు అందిస్తారని ఆయన తెలిపారు. సమాచారం కోసం 9885159906కు ఫోన్ చేయాలని సూచించారు.

సైబర్ నేరాలను అరికట్టాలి

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎస్సై నవీన్‌కుమార్

చిల్పూరు, ఆగస్టు 6 : సైబర్ నేరాలను అరికట్టేందుకు అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లిలో మంగళవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ అపరిచితుల ఫోన్‌కాల్స్‌కు స్పందించొద్దని, సెల్‌ఫోన్స్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. రైతులు, వ్యాపారులను మోసగించేందుకు యత్నించే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే టోల్ ఫ్రీ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కుమారస్వామి, కానిస్టేబుళ్లు ఇంద్రాచారి, అనిల్, ఆటోయూనియాన్ నాయకులు ఇల్లందుల సారయ్య, చింటు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాధమ్మకు బ్యాగ్‌ను అప్పగిస్తున్న డీఎం స్వాతి

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

జనగామ, ఆగస్టు 6 (నమస్తే తెలంగాణ) : వృద్ధురాలు బస్సులో పోగొట్టుకున్న బ్యాగును ఆర్టీసీ జనగామ డిపో సిబ్బంది తిరిగి అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. మానుకోట జిల్లా తొర్రూరు మండలం పోచంపల్లి నుంచి ఉప్పల్‌కు తొర్రూర్ డిపో బస్సులో మంగళవారం ప్రయాణించిన వృద్ధురాలు రాధమ్మ జనగామకు రాగానే కండక్టర్‌కు చెప్పకుండా టాయిలెట్స్‌కి వెళ్లింది. తిరిగి వచ్చేసరికే బస్సు వెళ్లడంతో రాధమ్మ ఆందోళనకు గురైంది. బస్సు సీట్లో ఉన్న సంచిలో బంగారు నక్లెస్, 6 తులాల పుస్తెలతాడు, 40 తులాల వెండి ఉందని జనగామ డిపో అధికారులకు సమాచారం ఇచ్చింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు బస్టాండ్ ఔట్ సోర్సింగ్ కానిస్టేబుల్ అనిల్‌కుమార్ ద్వారా బస్సు వివరాలు తెలుసుకొని డ్రైవర్, కండక్టర్‌కు సమాచారం ఇచ్చి బ్యాగును తిరిగి తెప్పించారు. మంగళవారం సాయంత్రం డిపో మేనేజర్ ఎస్ స్వాతి, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు సమ్మయ్య, యాకయ్య సమక్షంలో బంగారం, వెండితో కూడిన సంచిని వృద్ధురాలికి అప్పగించారు.

రైలు కిందపడి వృద్ధుడి ఆత్మహత్య

జనగామ చౌరస్తా, ఆగస్టు 6 : జిల్లా కేంద్రంలోని బాణాపురం అయ్యప్ప గుడి సమీపంలో మంగళవారం ఉదయం రైలుకింద పడి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నట్లు కాజీపేట జీఆర్పీ పోలీసులు తెలిపారు. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఆర్ రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక బాణాపురం ఇందిరమ్మ కాలనీకి చెందిన నాయిని అంజయ్య (76) కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం గుర్తు తెలియని రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి వెల్లడించారు.